ప్రజాశక్తి

శనివారం 15 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

దాహం తీరేనా!

- వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు
- కృష్ణాజిల్లాలో రూ.8.06 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిపాటిగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య పరిష్కారానికి జిల్లా గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్) విభాగం ప్రణాళికలు రూపొందించింది. దీనికి రూ.8 కోట్ల 6 లక్షల 77 వేలు అవసరమని ప్రతిపాదనలు పంపింది.

266 తాగునీటి చెరువులకు అనుసంధానంగా పిడబ్ల్యుసి స్కీం, 16 సిడబ్ల్యుసి స్కీంలు, 847 బోర్ వెల్స్‌కు అనుసంధానంగా ఉన్న 901 పిడబ్ల్యుఎస్ స్కీంల ద్వారా కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతోంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో స్కీంలకు అనుసంధానంగా ఉన్న చెరువులు నింపినా మార్చి నెల రెండోవారం నుంచి కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలో పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తీవ్రతరమవుతోంది. సముద్ర తీరంలోని మచిలీపట్నం, కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లోనూ, మెట్ట ప్రాంతాలుగా ఉన్న గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు తదితర మండలాల్లో వేసవిలో తాగునీటి సమస్య అధికంగా ఉంటుంది. నందివాడ, గుడివాడ రూరల్ మండలాల్లో ఆక్వా వ్యర్థాలతో నీటి కాలుష్యం ఏర్పడుతోంది. సముద్ర తీర ప్రాంతాల్లోని భూగర్భ జలాల్లో ఉప్పు సాంద్రత ఎక్కువగా బోర్లు, చేతి పంపులు, బావుల్లోని నీరు గొంతు తడుపుకోవడానికి పనికిరావడం లేదు.



నిధులు ఇస్తేనే యాక్షన్ ప్లాన్

కృష్ణాజిల్లాలోని 901 పిడబ్ల్యుస్కీం స్థితిగతులను పరిశీలించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించారు. జిల్లాలో 497 గ్రామ పంచాయతీలుండగా 172 శివారు ప్రాంతాల్లో ప్రతిఏటా నీటి సమస్య తీవ్రత అధికంగా ఉంటోందని గుర్తించారు. మొత్తం 410 శివారు ప్రాంతాలకు వాహనాల్లో 36,339 ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలి. (మిగతా 2లో)

సత్యవర్ధన్‌ను చిత్రహింసలు పెట్టారు

వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ, గన్నవరం

గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారైన ముదునూరి సత్యవర్ధన్‌ను చంపాలనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్, ఆయన ప్రధాన అనుచరులు ఒక రాత్రంతా చిత్రహింసలు పెట్టారని, అతని వషణాలపై తన్నారని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. వంశీ, అనుచరులు అతడిని అపహరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. తొలుత విజయవాడ నుంచి అతన్ని అపహరించి, భయపెట్టి, బెదిరించి.. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసు ఉపసంహరించుకుంటున్నట్లుగా అఫిడవిట్‌పై సంతకాలు చేయించుకున్నారని, ఆ తర్వాత న్యాయస్థానానికి తీసుకెళ్లి ఆ కేసుకు తనకు సంబంధం లేదని, ఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనంటూ వాంగ్మూలం ఇప్పించారని గుర్తించారు. ఆ వాంగ్మూలానికి కట్టుబడి ఉండకపోతే సత్యవర్ధన్ కుటుంబ సభ్యుల్ని చంపేస్తామంటూ బెదిరించారని తేల్చారు. ఈ కేసులో వల్లభనేని వంశీ మోహన్, వెలినేని దేవి దుర్గ వెంకట శివరామకృష్ణ, నిమ్మల లక్ష్మీపతిని అరెస్టు చేసిన పటమట పోలీసులు గురువారం రాత్రి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండు రిపోర్టు సమర్పించారు.

ఆయుష్ వద్ద నుంచి అపహరించారు..

విజయవాడ ఆయుష్ ఆసుపత్రి వద్ద పొట్టి రాము అనే వ్యక్తిని కలవాలంటూ సత్యవర్ధన్‌పై వంశీ, ఆయన ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లు ఒత్తిడి తీసుకొచ్చారు. వంశీ ప్రోద్బలం, ప్రేరేపణ మేరకు ముందుగా రూపొందించుకున్న నేరపూరిత కుట్రలో భాగంగా.. అక్కడ పలువురు చట్టవిరుద్ధంగా గుమికూడారు. సత్యవర్ధన్ అక్కడికి వెళ్లగానే (మిగతా 2లో)

విజయవాడలో యుపి ముఠా భారీ చోరీ

రూ.2.5 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం



చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజాశక్తి-విజయవాడ

వాళ్లంతా చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే... దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరించి ముందుగా రెక్కీ నిర్వహిస్తారు. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడలో సంచలనం రేపిన రూ.2.5 కోట్ల విలువైన ఐఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డీప్‌చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్‌కుమార్, జయప్రకాష్ విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐ ఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈ నెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. రంజిత్ అనే వ్యక్తి నిందితులకు గోడౌన్ వివరాలు అందించడంతో మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు పథకం రచించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ.2.5 కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం (మిగతా 2లో)

లక్ష్మణరావుకే మా మద్దతు

- పలు రంగాల్లోని ఉద్యోగులను కలిసిన పిడిఎఫ్ అభ్యర్థి
- విజయవాడలో విస్తృత ప్రచారం



ఎపిఎన్‌జిఒ నేతలను మద్దతు కోరుతున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఈ నెల 27వ తేదీన జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు విజయవాడలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, బిఎస్ఎన్ఎల్ సంఘాల నాయకులను లక్ష్మణరావు కలిశారు. బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మద్దతు తెలిపి మాట్లాడారు. లక్ష్మణరావు గత 14 సంవత్సరాల కాలంలో శాసన మండలిలో పలు సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తుచేశారు. అనంతరం ఏపీఎన్జీవో రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిన లక్ష్మణరావు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, ఎ.విద్యాసాగర్‌లను కలిసి ఉద్యోగుల మద్దతు ఇవ్వాలని కోరారు. రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో పలు సంఘాల నాయకులను కలిసి ఓటు వేయాలని కోరారు. అనంతరం ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో న్యాయవాదుల (మిగతా 2లో)

చేనేత, హస్త కళాకారులకు ప్రోత్సాహం

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ
- నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవ్ ప్రారంభం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నైపుణ్యం కలిగిన కళాకారులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా 'గ్రామీణ్ భారత్ మహోత్సవ్'ను ఏర్పాటు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహోత్సవ్‌ను కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి చేనేత, (మిగతా 2లో)

థమన్ మ్యూజికల్ నైట్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ శనివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న థమన్ మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో స్టేడియం, పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పరంగా సామాన్య ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమీషాలి, డా. తిరుమలేశ్వరరెడ్డి, మహేశ్వరరాజు, సరిత, కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

సత్యవర్ధన్‌ను చిత్రహింసలు పెట్టారు

కారులో అతన్ని ఎక్కించి హనుమాన్ జంక్షన్‌కు తీసుకెళ్లారు. అతన్ని బెదిరించి వాంగ్మూల పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. మర్నాడు ఏ9, ఏ10 కలిసి సత్యవర్ధన్‌ను విజయవాడ న్యాయస్థానానికి తీసుకెళ్లి.. ఈ కేసుకు తనకు సంబంధం లేదని, ఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని చెప్పించారు. కేసు ఉపసంహరించుకుంటున్నట్లుగా న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇప్పించారు.

హైదరాబాద్‌లోని వంశీ నివాసానికి

వాంగ్మూలం తర్వాత ఈ నెల 10, 11 తేదీల మధ్య సత్యవర్ధన్‌ను హైదరాబాద్ తరలించి మై హోమ్ భూజలో వంశీ వద్దకు తీసుకువెళ్లారు. ఆరాత్రంతా అతడికి చిత్రహింసలు పెట్టారు. ఆయన్న చంపేయాలనుకున్నారు. అనంతరం అతన్ని ఏ9, ఏ10, ఏ12లు వాహనంలో విశాఖపట్నం తీసుకెళ్లారు. విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో ఉన్నారు. ఈనెల 12న సత్యవర్ధన్‌ను ఏ11కు చెందిన ఎండాడలోని ఓ ఫ్లాట్‌లో ఉంచారు. అతనితో పాటు ఏ7, ఏ8, ఏ10 కూడా అక్కడే ఉన్నారు. ఏ10 ఇప్పటికీ అదే అతిథిగహంలో ఉన్నారు. సత్యవర్ధన్‌ను విజయవాడ నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి తీసుకెళ్లిన వేల్పుల వంశీ పరారీలో ఉన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో 12 మందిని నిందితులుగా పేర్కొన్న పోలీసులు వారిలో ఐదుగురి పేర్లను ప్రస్తావించలేదు. 'మాజీ ఎంఎల్ఎ వంశీకి తీవ్రమైన నేర చరిత్ర ఉంది. ఇదే స్వభావంతో మిగిలిన నిందితులను కూడా నేరం చేసేలా ప్రోత్సహించారు. వంశీపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి" అని పేర్కొన్నారు.

వంశీపై కేసును పకడ్బందీగా విచారిస్తున్నాం : విజయవాడ సిపి

మాజీ ఎంఎల్ఎ వంశీని పోలీసు కస్టడీకి తీసుకుంటామని విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయి. నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దష్టిపెట్టాం. టెక్నాలజీ నుంచి ఎవరూ తప్పించుకోలేరు. కేసును పకడ్బందీగా డీల్ చేస్తున్నాం" అని సిపి తెలిపారు. వంశీని విజయవాడ పోలీసులు గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్‌సి, ఎస్‌టి ఎట్రాసిటీ వ్యవహారంలో వంశీతోపాటు మరికొందరిపై విజయవాడలోని పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

చేనేత, హస్త కళాకారులకు ప్రోత్సాహం

హస్తకళల ప్రదర్శనను ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. కళాకారుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయన్నారు. చేనేత, హస్తకళలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఆఫ్‌ఫార్మ్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు నాబార్డ్ చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు, స్వయం సహాయక బృందాలు, సూక్ష్మ వ్యాపారులు తమ ఉత్పత్తులను విస్తృ మార్కెట్లకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రదర్శనలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 23 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, నారాయణపేట సిల్క్, కాటన్ చీరలు, సిక్కోలు కాటన్ చీరలు, బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలు ఆకట్టుకోనున్నాయని చెప్పారు. నాబార్డు సీజీఎం ఎం.ఆర్.గోపాల్ గ్రామీణ రైతులు, మత్స్యకారులు, చేనేత కళాకారులు, చిరు వ్యాపారస్తుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సహకారం అందిస్తూ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని నాబార్డు ముందుకు తీసుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు (ఏపీ) జనరల్ మేనేజర్ డా. కె.వి.ఎస్.ప్రసాద్, డిజిఎం రామచంద్రమూర్తి, ఆప్కాబ్ ఎమ్‌డి డా. ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఎపిజివిబి చైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి, ఆర్‌బిఐ జిఎం రాజేష్ కె.మహానా, ఎస్ఎల్‌బిసి ఎజిఎం శ్రీనివాస్ దాసియం తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో యుపి ముఠా భారీ చోరీ

మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బీహార్‌లో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బీహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్‌ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ తెలిపారు. విజయవాడ సిటీ పరిధిలో సురక్ష పథకంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో నిందితులను సులువుగా గుర్తించగలిగామని సీపీ తెలిపారు.

లక్ష్మణరావుకే మా మద్దతు



రైల్వే ఉద్యోగ సంఘాల నేతలతో లక్ష్మణరావు

మద్దతు కోరారు. ఆలిండియా లాయర్స్ అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు రమేష్, సంపర శ్రీనివాసరావు, కోటి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి లక్ష్మణరావుకే తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అనంతరం ఎంబివికెలో జరుగుతున్న ఆలిండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉద్యోగుల సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడారు.

దాహం తీరేనా !

దీనికి గానూ రూ. 4 కోట్లు, 67 లక్షల 29 వేలు, 10,500 ట్రిప్పులు ఎద్దుల బళ్లపైన సరఫరా చేయడానికి రూ. 1 కోటి 5 లక్షలు, బోర్ల మరమ్మతులకు రూ.16.80 లక్షలు, 100 గ్రామాల్లో బోర్లు, బావులు శుభ్రపరచడానికి, మరమ్మతులకు రూ.35 లక్షలు ఇతర ఖర్చులతో కలిపి మొత్తం రూ. 8 కోట్ల 6 లక్షల 77 వేలు అవుతుందని అంచనా వేశారు. ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా అవసరమైన నిధులు విడుదల చేస్తేనే ఆయా ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించడానికి వీలవుతుంది.

CHANGE OF RELIGION

Ballavarapu Peddulu S/O Ballavarapu Samudrudu R/O H.No 2-54 , VTC: Thummalapalle, PO: Tummalapalli. Sub District: Nandivada , District : Krishna, State: Andhra Pradesh, Pin: 521 321. Have Changed My Religion From "HINDUISM" To "CHRISTIANITY" For All Purposes With Effect From 25-05-2010. I Have Changed My Religion Only, Not My Name.

IN THE COURT OF THE IV ADD CIVIL JUDGE (JUNIOR DIVISION) : KRISHNA: VIJAYAWADA
IA.No.120/2019 IN OS.No: 489/2019.

Between:
M/s Lingamallu Silks, Rep By Prop: L.V.Sailesh Kumar ....Petitioner.
AND
M/s Sri Gowrisankara Cloth Stores, Rep By Prop: B.V.AppaRao (died) and others ..... Respondents.

Respondents:
1.) Balusu Venkataravamma, W/o Narayana, Hindu, aged about 71 years resident of near Gandhi Bazar, Durgi - 522612, Macharla, Guntur District. (Respondent.No.2)
2.) Balusu Hemanth, S/o Late Appa Rao, Hindu, aged about 12 years resident of near Gandhi Bazar, Durgi -522612, Macharla, Guntur District. (Respondent.No.3)
3.) Balusu Harshita, D/o Late Appa Rao, Hindu, aged about 10 years resident of near Gandhi Bazar, Durgi -522612, Macharla, Guntur District. (Respondent.No.4)
(Both respondents 3 & 4 being minors represented by their paternal Grand mother and guardian i.e 2nd respondent herein)

Take notice that the above petition is posted to 24-02-2025 and you are hereby inform to appear before the Hon'ble court on 24-02-2025at 10.30 AM either inperson or through an Advocate, if you fail to attend the Hon'ble court on that day the petition will be disposed exparte against you.
(By order of the Hon'ble court)
Ch.Damodara Rao,
(Advocate for Petitioner).
9393999545.

IN THE COURT OF THE IV ADD CIVIL JUDGE (JUNIOR DIVISION) : KRISHNA: VIJAYAWADA
OS.No: 489/2019.

Between:
M/s Lingamallu Silks, Rep By Prop: L.V.Sailesh Kumar .... Petitioner.
AND
M/s Sri Gowrisankara Cloth Stores, Rep By Prop: B.V.AppaRao (died) and others ..... Respondents.

Respondents:
1.) Balusu Venkataravamma, W/o Narayana, Hindu, aged about 71 years resident of near Gandhi Bazar, Durgi - 522612, Macharla, Guntur District. (Respondent.No.2)
2.) Balusu Hemanth, S/o Late Appa Rao, Hindu, aged about 12 years resident of near Gandhi Bazar, Durgi -522612, Macharla, Guntur District. (Respondent.No.3)
3.) Balusu Harshita, D/o Late Appa Rao, Hindu, aged about 10 years resident of near Gandhi Bazar, Durgi -522612, Macharla, Guntur District. (Respondent.No.4)
(Both respondents 3 & 4 being minors represented by their paternal Grand mother and guardian i.e 2nd respondent herein)

Take notice that the above petition is posted to 24-02-2025 and you are hereby inform to appear before the Hon'ble court on 24-02-2025 at 10.30 AM either inperson or through an Advocate, if you fail to attend the Hon'ble court on that day the petition will be disposed exparte against you.
(By order of the Hon'ble court)
Ch.Damodara Rao,
(Advocate for Petitioner).
9393999545.

ఆయుర్వేదంలో అన్ని రోగాలకు చికిత్స




విజయవాడ : ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఆయుర్వేద వైద్య విధాన పద్ధతుల ద్వారా అన్ని రోగాలూ నయమవుతూ మటుమాయం అవుతున్నాయని ఆయుర్వేద వైద్యవిభాగం విశ్రాంత ప్రొఫెసర్లు డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ సీమకుమారి అన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల ఆరో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురుమూర్తి, సీమకుమారి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో చెప్పిన అనేక మూల సూత్రాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధికి సంబంధించిన ద్రవ్యాలు, ఆహార తయారీ విధానాలు, చికిత్సలు, నివారణా పద్ధతులు చాలా బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గ్రంథి సత్యప్రశాంత్ మాట్లాడుతూ మాధవ్‌బాగ్ విభాగం ద్వారా ఆయుర్వేద వైద్యంలో ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రథమంగా వచ్చే నెల నుంచి తమ ఆసుపత్రిలో కార్డియాక్ సేవలను అందించబోతున్నామని వివరించారు.

పేరు మార్పు

చేపూరి మరియమ్మ, తండ్రి నాంచారయ్య, మంత్రిపాలెం, మొవ్వ మండలంకు చెందిన నేను చిట్టూరి బసవేశ్వరరావుతో వివాహం జరగటంతో **చిట్టూరి లక్ష్మీ ప్రసన్న** గా పేరు మార్చుకోవడమైనది. ఇకపై **చుట్టూరి లక్ష్మీప్రసన్న** గా పిలవాలని తెలియజేస్తున్నాను.

ఇట్లు,
చిట్టూరి లక్ష్మీ ప్రసన్న,
భర్త చిట్టూరి బసవేశ్వర రావు,
డోర్ నెంబర్-54-25 చిట్టూరు, జోడు గూడెం, ఘంటసాల మండలం,
కృష్ణాజిల్లా-521132.
సెల్ నెం:9381405119



పాసుపుస్తకాలు పోయినవి

నాది ఏ కొండూరు మండలం కోడూరు గ్రామం. నేను అనగా దాడి మోహనరావు S/o సీతారామయ్య. నేను బ్యాంక్ లోన్ కొరకు ది.08-02-2025వ తేదీన కోడూరు నుండి కంభంపాడు వస్తుండగా నా పాసు పుస్తకం. నెంబర్ 333089. మరియు నా భార్య దాడి స్వర్ణ పాసు పుస్తకం నెంబర్ 607252. మరియు నా కుమారుడు దాడి రామకోటేశ్వరరావు పాసు పుస్తకం నెంబర్.607253. నెంబర్లు కల పాసు పుస్తకాలు మార్గ మధ్యంలో పోయినవి. ఎవరికి అయినా దొరికినచో నానెంబర్ కి పోన్ చేయగలరు.

ఇట్లు
దాడి మోహనరావు
సెల్.9603016305

దస్తావేజులు పోయినవి

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ శివారు కొత్తపేట గ్రామానికి చెందిన బొప్పన సత్యనారాయణ తండ్రి : చంద్రయ్యకు చెందిన పొలం దస్తావేజులు పోయినవి. మోదుమూడి రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 27-4లో య. 1-68 సెంట్లకు సంబంధించిన దస్తావేజులు ఇటీవల తమ ఇంటి వద్ద నుండి అవనిగడ్డ జిరాక్స్ సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగలరు. లేదా తన ఫోన్ నెం. 8125763118కు ఫోన్ చేసి తెలుపగలరు.

ఇట్లు
బొప్పన సత్యనారాయణ, తండ్రి : చంద్రయ్య,
కొత్తపేట, అవనిగడ్డ, అవనిగడ్డ మండలం.
సెల్ నెం: 81257 63118

గ్రామపంచాయతీ కార్యాలయం, గురజాడ

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం.నిల్ /11-02-2025 **తేది : 11-02-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గురజాడ గ్రామపంచాయతీ పరిధిలో 2025-26వ సం॥నకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 18-02-2025 మంగళవారం ఉదయం 11-00గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ట్యాంక్ ఆపరేటర్‌గా ఇద్దరు వ్యక్తుల సేవలు (2)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-
2.	స్వీపరు సేవకు ఒక వ్యక్తి (1)	- డు -	రూ.1000/-
3.	వీధి దీపముల సేవకు ఒక వ్యక్తి (1)	- డు -	రూ.1000/-

కార్యదర్శి నోట్ :- 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
2) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.
4) ధరావత్తు చెల్లించి రశీదు జతపర్చవలెను.
5) 50 సం॥ల లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు.
6) గ్రామపంచాయతీ వారి ఆమోద మేరకు టెడర్లు ఖరారు పర్చబడును.

సం/- వి.భార్గవి, పంచాయతీ కార్యదర్శి,
గురజాడ గ్రామపంచాయతీ, పమిడిముక్కల మండలం.

గ్రామపంచాయతీ కార్యాలయము, రాయనపాడు

ఆర్.ఓ.సి. నెం. 17/2025, **తేది : 13-02-2025**

టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ రూరల్ మండలం, రాయనపాడు గ్రామపంచాయతీనకు సంబంధించిన ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సం॥నకు (అనగా 1-4-2025 నుండి 31-3-2026) సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ది. 19-2-2025 గురువారం ఉదయం 10-00 గం.ల నుండి సాయంత్రం 3-00 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	సంఖ్య	కాలపరిమితి
1.	రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ సిబ్బంది	ముగ్గురు (3)	1-4-2025 నుండి 31-3-2026 వరకు
2.	వీధి దీపముల రిపేరు నిర్వహణ సిబ్బంది	ఇద్దరు (2)	1-4-2025 నుండి 31-3-2026 వరకు
3.	పారిశుధ్య నిర్వహణ సిబ్బంది	పదిహేను (15)	1-4-2025 నుండి 31-3-2026 వరకు

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామపంచాయతీ ఆర్థిక నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.
నోట్ : టెండరు డిపాజిట్ రూ.2,000/- లేక హామీపత్రములు సమర్పించవలెను.

సం/- పి.వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, రాయనపాడు.

సం/- శ్రీమతి కాటంనేని కళ్యాణి
సర్పంచ్, గ్రామపంచాయతీ రాయనపాడు

పారిశుద్ధ్యం మెరుగుదలకు స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పర్యావరణాన్ని కాపాడుతూ పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ ప్రకటిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ పై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛత గ్రీన్ లీఫ్ జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు రంగంలోని ఆతిథ్య సౌకర్యాలు కల్పిస్తున్న హెూటల్స్, రెస్టారెంట్లు, హెూమ్ స్టే లు, ధర్మశాలలు లాడ్జీలు లో ఆతిథ్య సౌకర్యా లకు రేటింగ్ ప్రకటిస్తామన్నారు. టాయిలెట్ సదుపా యాలు, వాటి నాణ్యతా ప్రమాణాలు, సురక్షిత పారిశుద్ధ్య సౌకర్యాలు, ఘన,ద్రవ వ్యర్థాల నిర్వాహణ, తడి పొడి చెత్త వేరు చేసే విధానం, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడక నిషేధం, ప్లాస్టిక్ వ్యర్థాల వేరు చేయడం పరిశీలించి 100 నుండి 130 మార్కులకు ఒక లీఫ్, 130 నుండి180 మార్కులకు మూడు లీఫ్ లు, 180 నుండి 300 మార్కులకు 5లీఫ్ లు కేటాయింపులు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ నటరాజ్, మెంబర్ సెక్రటరీ, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి. రామ లక్ష్మణరావు, కమిటీ సభ్యులు జెడ్పి సీఈవో కన్నమ్మ నాయుడు, డిపిఓ అరుణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఉన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి మోపిదేవి : మండల పరిధి లోని మెరకనపల్లి శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని శుక్రవారం పలువురు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్థులు ఆయన సిఫార్సు చేసిన వినతిపత్రం మోపిదేవి మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఆధికారులకు అందచేశారు. శ్మశానం ఆక్రమణలు తొలగించి, జంగిల్ క్లియరెన్స్ చేయించాలని కోరారు. రోడ్డు, నీటి సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరారు. జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి సునీల్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మెరకనపల్లి సుబ్బారావు (బుల్లి) స్థానిక కమ్యూనిస్టు నాయకులు నంద్యాల ప్రభురావు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు నివాళి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి తరానికి నిజమైన ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య అని, ఆయన ఆశయాల సాధన దిశగా అడుగు వేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సిహెచ్. కన్నమ్మ నాయుడు, సాంఘిక సంక్షేమశాఖ డిడి షేక్ షాహిద్ బాబు, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ సాల్మన్ రాజు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్,సెక్షన్ సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద సంజీవయ్య చిత్రపటానికి బుద్ధ ప్రసాద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవయ్య రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, జనసేన చల్లపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు బో ందలపాటి వీరబాబు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బాబురావు పాల్గొన్నారు.


మచిలీపట్నంలో నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ


అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

అదేవిధంగా టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంజీవయ్య చిత్రపటానికి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న బండి రామకృష్ణ

విద్యుదాఘాతంతో బేకరి దగ్ధం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పీటర్స్ బేకరీ గురువారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయింది. కుందేటి వెంకటేశ్వరరావు పార్వతి దంపతులు గత 15 సంవత్సరాల నుండి పీటర్స్ బేకరీ నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి వ్యాపారం ముగిసిన వెంటనే తాళాలు వేసి ఇంటికి వెళ్ళామని ప్రమాదం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే షాపు వద్దకు చేరుకున్నామని, ఈ ప్రమాదంలో 5.ఫ్రిజ్ లతో పాటు రాత్రి లోడ్ చేసిన సరుకులతో సహ మొత్తం అగ్నికి ఆహుతి అయిందని 15 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితురాలు కుందేటి పార్వతి రోధించింది. జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలం దొండపాడు కాలువ సమీపంలోని నాగన్న చెరువు వద్ద నివాసముండే ఓ మహిళ కాలువలో దూకి ఆత్మహత్య యత్నం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న సమయంలో తాలూకు పోలీస్టేషన్ సిబ్బంది కాపాడినట్లు రూరల్ పోలీస్టేషన్ ఎస్.ఐ ఎన్.చంటిబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొండపాడు కాలువ సమీపంలోని నగన్న చెరువు వద్ద నివాసముండే ఓ మహిళకు ఆమె తల్లిదండ్రులకు చిన్న ఘర్షణ రావడంతో మనస్థాపం చెందిన మహిళ సమీపంలోని దొండపాడు కాలువలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నం చేసుకోబోయింది. ఆసమయంలో గస్తీలో ఉన్న తాలూకా పోలీస్‌లే ఆమెను కాపాడి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అనంతరం ఎస్ఐ చంటిబాబు ఆమెకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.



రిలేదీక్ష చేస్తున్న దృశ్యం

ఆర్‌సిటి కార్మికుల రిలేదీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : నిబంధనలకు విరుద్ధంగా జరిగిన చార్ట్ కౌన్సిలింగ్ రద్దుచేసి కేంద్ర కార్యాలయం సర్కులర్ అమలు చేయాలని కోరుతూ ఉయ్యూరులో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు శుక్రవారం రిలేదీక్షలు చేపట్టారు. అసోసియేషన్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ చార్ట్ కౌన్సిలింగ్లో డిపో మేనేజర్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పక్షపాత వైఖరితో మొండి వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. చార్ట్ కౌన్సిలింగ్ రద్దు చేయాలని పదిరోజులుగా తమ అసోసియేషన్ ఎర్రరిబ్బన్ల తో విధులకు హాజరైనా డీఎం పట్టనట్టు వ్యవహరించడంతో రిలేదీక్షలు చేపట్ట వలసిన పరిస్థితి కల్పించారని ఆందోళన వ్యక్తంచేశారు. చార్ట్ కౌన్సిలింగ్ను వ్యతిరేకిస్తూ 60 మంది ఉద్యోగులు ఇచ్చిన రిప్రజెంటేషన్ పరిగణలోకి తీసుకోవాలన్నారు.

పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి


గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి -గుడ్లవల్లేరు : పిల్లల ఎదుగుదలకు సమతుల ఆహారం అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్ తెలిపారు. మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బీ పడ్డాయి భీ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం రెండవ రోజు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ పోషకాహారం, పరిశుభ్రల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పిల్లలు సమగ్రమైన ఎత్తు బరువు పెరగాలంటే సమస్యలు ఏమైనా ఆహారం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డిపిఓ పద్మావతి, సూపర్వైజర్స్ వాణి , అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బందరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు పోషక్ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం కాలేఖాన్ పేట పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్ర మాన్ని ఇ.సి.డి.ఎస్ సూపర్వై జర్లు జి మాలతీ,బి కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందివాడ :** మహిళా శిశు సంక్షేమ అభివద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయ్ ఫ్లోరెన్స్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పోషన్ బి పడ్డాయి కార్యక్రమం పై మండలంలో ఉన్న అంగనవాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషన్ బి పట్వాడ కార్యక్రమం పై కార్యకర్తలు ఆయా అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భిణీలో బాలింతలు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సూపర్వైజర్లు భవాని,నాగ శిరీష అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల జడ్పీ హైస్కూల్లో మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ, పఢాయి భీ శిక్షణ తరగతులు రెండో రోజు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం, విటమిన్లు, ఏయే పండ్లు, కూరగాయలు, పాలు, పాల పదార్థాల్లో ఏయే విటమిర్లు ఉంటాయో సూపర్ వైజర్లు రమా నాగమణి, మేరీ వివరించారు. అన్ని విటమిన్లు, ఆహార లోపం వలన వచ్చే అనారోగ్యాలు, నివారణకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి అంగన్వాడీ కార్యకర్తలకు ప్రదర్శన ద్వారా చూపిస్తూ వివరిస్తూ ఘంటసాల మండల ఐసీడీఎస్ సెక్టార్ల సూపర్ వైజర్లు శిక్షణ అందించారు. శిక్షణ పొందిన కార్యకర్తలు అంగన్వాడీలకు వచ్చే గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** పోషణ భీ - పడాయి భీ అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ సిడిపిఓ ఎ.విజయఫ్లారెన్స్ అంగన్ వాడీ వర్కర్లు ప్రత్యేక శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయఫ్లారెన్స్ మాట్లా డుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు పాఠశాలలోని విద్యార్థుల పెంపుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.నాగజ్యోతి, ఎ.జయంతి, తదితరులు పాల్గొన్నారు.


నందివాడ మండలంలో...


ఘంటసాల మండలంలో...

ఎగ్జిబిషన్ ప్రమాదంపై విచారణ చేపట్టాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి - విజయవాడ : విద్యాధరపురం లేబర్‌కాలనీ గ్రౌండ్‌లోని జలకన్య ఎగ్జిబిషన్ అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలకన్య ఎగ్జిభిషన్ అగ్నిప్రమాదం ఘటన వెనుకాల ఆనేక ఆందోళనకరమైన, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకపోయినా, ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోయినా అంతటి భారీస్థాయిలోని ఎగ్జిబిషన్‌ను పది రోజులకు పైగా నిర్వహిస్తుంటే నగరపాలక సంస్థ అధికారులకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఒకవేళ తెలిసినా మిన్నకుండిపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎగ్జిభిషన్‌లో అగ్నిప్రమాదం జరగడానికి ముఖ్యకారణం వివిధ ప్రభుత్వశాఖల అధికారుల మధ్య లోపించిన సమన్వయం, వారి బాధ్యతారాహిత్యం అని తేటతెల్లం అవుతుందని విమర్శించారు.

ప్రమాద స్థలం సందర్శన

వన్‌టౌన్ : సిపిఎం పశ్చిమ నగర బృందం జలకన్య ఎగ్జిబిషన్ లో అగ్ని ప్రమాదం సంఘటనా స్థలాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర ఫ్లోర్ లీడర్ బి. సత్యబాబు మీడియా తో మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లేబర్ కాలనీ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో జరిగిన అగ్నిప్రమాదం వివిధ డిపార్ట్మెంట్ల వారిగా చోటు చేసుకున్న నిబంధనలకు విరుద్ధమైన చర్యల వలన ఈ ప్రమాదం కారణమని తెలిపారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు సంబంధించి ముఖ్యంగా డిఅండ్‌ఒ ట్రేడ్ లైసెన్స్ మంజూరు చేయాలంటే కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారి సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతి మంజూరు కావలసి ఉందని, కానీ ఈ ప్రక్రియ నడవలేదని, తద్వారా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారన్నారు. మునిసిపల్ నిబంధనల ప్రకారం ట్రేడ్ లైసెన్స్ మంజూరు ప్రక్రియ నడవలేదన్నారు. దానికి కావాల్సిన విద్యుత్‌ను దొడ్డిదారిన వినియోగించారని, అధికారుల నుంచి ఎటువంటి అనుమతి తీసుకోలేదన్నారు. ఫైర్‌సేఫ్టీ అంశాలను గాలికొదిలేశారన్నారు. ఫైర్‌సేఫ్టీ నిబంధనల ప్రకారం 50వేల లీటర్ల నీటిని ఎగ్జిభిషన్ పరిధిలో స్టాక్ ఉంచాలన్నారు. అలా జరగలేదన్నారు. కనీసం ఎగ్జిభిషన్ నిర్మాణ స్ట్రక్చర్ ప్రమాదాలను నివారించేలా లేదన్నారు. ఎగ్జిభిషన్ గడువు గత జనవరి 31తో ముగిసిందని, అయినా ఎటువంటి అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నా విఎంసి అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా దరఖాస్తు దారుడు అడిగితే అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వాణిజ్య పన్నుల శాఖ సంబంధిత స్టాల్స్ నుండి జీఎస్టీ వసూలు చేసిందా? సంబంధిత డిపార్ట్మెంట్ అనుమతి ఉందా అని ప్రశ్నించారు. కమర్షియల సిలిండర్లు వినియోగించకుండా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగించడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కాలేదన్నారు. జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ వీటన్నింటిపై సమగ్రమైన విచారణ చేపట్టి, బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు వి. నారాయణ, కే . సూరిబాబు జి . ఆదిలక్ష్మి, 44వ డివిజన్ నాయకులు కె శేషుమణి, విక్రమ్ లక్ష్మి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాశీనాథ్



అమ్మకం, కొనుగోలుపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో శుక్రవారం కొనుగోలు, అమ్మకం విధానాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వ్యాపార వాణిజ్య రంగాల గురించి తెలుసుకోవాలన్నారు. అవగాహన సదస్సులో భాగంగా రైతు బజార్, పూల మార్కెట్, పండ్ల మార్కెట్లను విద్యార్థులచే ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వచన కవిత్వానికి యువతే సారథులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో అందరినీ ఆకట్టుకునే ప్రక్రియ వచన కవిత్వం అని, యువతరం ఈ కవిత్వానికి సారథ్యం వహించాలని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం (నెల్లూరు) సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం పక్షాన వచన కవిత్వంపై ఏర్పాటుచేసిన రెండు రోజుల కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంపత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని సంఘటనలు, ఇతివృత్తాలు కవిత్వానికి కావల్సిన స్ఫూర్తిని అందిస్తాయన్నారు. యువతలో సృజనాత్మక శక్తి అధికంగా ఉంటుందని, దీనికి సాహిత్యాన్ని జత చేస్తే ఉత్తమ కవిత్వం వెలువడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ నగరంలోని వివిధ కళాశాలల నుంచి 95 మంది విద్యార్థులు కార్యశాలలో పాల్గొంటున్నట్లు చెప్పారు. తెలుగు భాషలో పరిశోధనలు, అధ్యాపక శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి ప్రాచీన తెలుగు కేంద్రం, కెబిఎన్ కళాశాల కుదుర్చుకున్న పరస్పర అంగీకార పత్రం (ఎం.ఒ.యు) మీద రెండు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. అనంతరం కొనసాగిన శిక్షణ విభాగాల్లో సాహితీవేత్తలు ఆచార్య మేడిపల్లి రవికుమార్, డాక్టర్ సుంకర గోపాల్ వచన కవిత్వం నిర్మాణం, శైలి, వస్తువు తదితర అంశాలను ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : మారుతున్న దేశకాల పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఎం.రాంప్రదీప్ అన్నారు. తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇఎండిపి కార్యక్రమంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా స్వశక్తితో వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఇంటికొక వ్యాపారవేత్త తయారవ్వాలని సత్సంకల్పంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని 9వ తరగతిలో పాఠ్యాంశంగా చేర్చిందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులలో సృజనాత్మకత స్వయం సమృద్ధి సాధించటం వంటి అంశాలపై అవగాహన పెరుగుతుందని రామ్ ప్రదీప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, పాఠశాల ప్రోగ్రాం రిసోర్స్ పర్సన్ బి సరోజినీ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆరోగ్య సంరక్షణ కూడా ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తిరువూరు నియోజక వర్గంలోని ముగ్గురికి, విజయవాడ ప్రాంతంలోని ఒకరికి మొత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి రూ.4,71,894 చెక్కులను అయన శుక్రవారం గురునానక్ కాలనీలోని తన పార్లమెంట్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, టీడీపి సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంధనాన్ని పొదుపుగా వాడాలి



సదస్సును ప్రారంభిస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇంధనాన్ని పొదుపుగా వాడి భావి తరాలకు అందించాలని పలువురు వక్తలు అన్నారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా 'శక్షం 2025' ప్రారంభ కార్యక్రమం శుక్రవారం నగరంలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పౌర సరఫరా శాఖ శాఖ కమీషనర్ అండ్ ఎక్స్-అఫీషియో సెక్రటరీ సౌరభ్ గౌర్, ముఖ్య అతిథిగా పాల్గొని శక్షంని ప్రారంభించి పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. భారత ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చమురు పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త వి.వేణుమాధవ్ స్వాగతం పలికారు. ఆయన స్వాగత ఉపన్యాసంలో భారతదేశ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ అయిన పెట్రోలియం మరియు సహజ వాయువు సంస్థలు దేశవ్యాప్తంగా చమురు, గ్యాస్ పరిరక్షణలపై అవగాహన నిర్వహిస్తుందన్నారు. సుస్థిర అభివృద్ధి, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణ రక్షణకోసం ప్రతిసంవత్సరం సంరక్షణ మహోత్సవం అనే పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అన్నారు ఈ సంవత్సరం ఫిబ్రవరి 14 నుండి 28 వరకు అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 15 రోజుల్లో వివిధ వర్గాల వినియోగదారులలో అవగాహనను పెంచడంకోసం సైక్లోథాన్, వాక్థాన్, సియన్జి ఆటో/కార్ ర్యాలీ ఎల్పిజి డెలివరీబాయ్స్కు శిక్షణ, గహిణులకు, స్కూల్, కాలేజ్ విద్యార్థులకు ఇంధన ఆదా చిట్కాలు మొదలగు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఐఓసియల్ విజయవాడ డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్ ఎ.వి. అనిల్ కుమార్, బిపిసిల్ విజయవాడ టెరిటరీ మేనేజర్ - రిటైల్ ప్రసాద్ రాజ్ మాట్లాడుతూ పెట్రోలియం ఉత్పత్తుల పరిరక్షణ, వినియోగంలో ప్రజల భాగస్వామ్య ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని అన్నారు, పర్యావరణ, ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడంకోసం క్లీన్, గ్రీన్ ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాలని కోరారు. గ్యాస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అవినాష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్పీసియల్, ఐఓసియల్, బిపిసియల్, గెయిల్ అధికారులు, వాటాదారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బిపిసియల్, ఎల్పిజి రీజియన్ మేనేజర్ సి.టి. వేణుగోపాల్ వందన సమర్పణ చేశారు.

కొడుకే హంతకుడు



వివరాలు తెలుపుతున్న పోలీసులు



ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎసిపి

ప్రజాశక్తి - మైలవరం : తండ్రిని చంపి తానే కటకటాల పాలయ్యాడు ఓ కొడుకు. ఈ ఉదంతం మైలవరం మండలం గ్రామ శివారు ములకలపెంటలో జరిగింది. ఎసిపి వై.ప్రసాద్‌రావు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 8న మొలకలపెంటలో కడియం శ్రీనివాసరావు పొలంలో అనుమానాస్పదంగా మృతి చెందాడు. శ్రీనివాసరావు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుసిఐ దాడి చంద్రశేఖర్, ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టామన్నారు. కుమారుడు పుల్లారావుపై అనుమానంతో తమదైన స్టైల్‌లో విచారణ చేయగా యూట్యూబ్‌లో చూసి ప్లాన్ ప్రకారం తండ్రిని చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. నేరం ఒప్పుకున్న పుల్లారావును కోర్టులో హాజరు పరిచినట్లు ఎసిపి తెలిపారు. ఐదు రోజుల్లోనే హత్య కేసును ఛేదించిన పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

అమాయకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించడంపై ధర్నా

హత్య కేసులో అమాయకులను తీసుకువచ్చి థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలని, దళితుడైన సంసోనుకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పి ఎస్ నాయకులు శుక్రవారం సాయంత్రం స్థానిక సిఐ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. అగ్రవర్ణాల వారికి ఒక న్యాయం, దళితులకు మరొక న్యాయమా అంటూ నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు ఏసిపి ప్రసాదరావు చేరుకున్నారు. సంసోను కుటుంబానికి న్యాయం చేయాలని, థర్డ్ డిగ్రీ ఉపయోగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన కారులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని సంసోనుకు న్యాయం జరిగేలా చూస్తానని ఎసిపి హామీ ఇవ్వటంతో ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఆదోరి నాగమల్లేశ్వరరావు, కోట డానియల్, సంసోను బంధువులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాన్‌హోల్స్ క్లీనింగ్

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని 40వ డివిజన్ భవానీపురంలోని గాంధీ బొమ్మరోడ్, చర్చి రోడ్‌లలో ఉన్న యూజిడి మాన్‌హోల్స్‌ను శుక్రవారం విఎంసి సిబ్బంది జెట్ ఇంజన్‌తో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి దగ్గరుండి పనులను పరిశీలించారు. విఎంసి సూపర్వైజర్ గోపి, వర్కర్స్ రమేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవిహెచ్‌బి కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా కింద తెలిపిన ప్రాంతాల్లో ఈ నెల 15 శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు (3 గంటలు) పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ పి.రవీంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఐజి కాలనీ, ఎల్‌ఐసి ఆఫీస్, రిలయన్స్ ఫ్రెష్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్‌టిటిపిఎస్ కొత్త గేటు వద్ద జరిగిన ప్రమాదం నుండి త్రుటిలో జనసేన అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల గాంధీ బయటపడ్డారు. ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి వైపుగా వెళ్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారణం ఆకస్మాత్తుగా రోడ్డు మీదకు వచ్చిన బూడిద ట్యాంకర్‌ను తప్పించబోయి డివైడర్‌ను అక్కల గాంధీ వాహనం ఢీకొంది. వాహనం నడుపుతున్న గాంధీ సోదరుడు అప్రమత్తంతో వాహనాన్ని నడపడంతో ప్రమాదం తప్పింది. వాహనంలో గాంధీతో పాటు కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్ ఉన్నారు. బూడిద ట్యాంకర్లు రోడ్డు పక్కన పార్కింగ్ చేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా యాజమాన్యం తీరు మారడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై బూడిద వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

లక్ష్మణరావు విజయం కోరుతూ ప్రచారం



మొవ్వ మండలంలో...



గన్నవరం మండలంలో...



అవనిగడ్డ మండలంలో...



తోట్లవల్లూరు మండలంలో...

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కోరుతూ మొవ్వ మండలం వేములమడ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ సుబ్రమణ్యం, కాకి రాజశేఖర్, యుటిఎఫ్ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మణరావు విజయాన్ని కోరుతూ మొవ్వ మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏపీ కౌలు రైతు సంఘం కష్ణ జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ సుబ్రమణ్యం, కాకి రాజశేఖర్, యుటిఎఫ్ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** పట్టభద్రుల హక్కుల కోసం నిజాయితీగా పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని వల్లూరు పాలెం గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. యెమినేని లెనిన్ బాబు, జుజ్జువరపు ఏసోబు, ఈడుపుగంటి డేవిడ్ రాజు, కే కొండలు బాబు, ఈదుల ప్రేమ్ కుమార్, వంద్రు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ శుక్రవారం గన్నవరంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. క్యాంపెయిన్ సందర్భంగా కోర్టు, పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ తదితరచోట్ల కరపత్రాలు పంపిణీ చేశారు. ఐలు నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు సూరగని సాంబశివరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఈనెల 27న కష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ ఎన్నికలలో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణ్ రావు కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అవనిగడ్డ మండలంలో మూడో రోజు విస్తత ప్రచారం నిర్వహించారు. అవనిగడ్డ లోని పలు బ్యాంకులు విద్యాసంస్థలకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అదేవిధంగా మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల కోసం ఉద్యోగు లు కార్మికులు ఉపాధ్యాయులు నిరుద్యోగుల సమస్యల కోసం పనిచేసే లక్ష్మణ్ రావుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచారంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముద్రాపు పోలినాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయులు బేతు వెంకటేశ్వరరావు, రాజా తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తొయ్యరా బస్సు హైలెస్సా...



బస్సు స్టార్ట్ కాకపోవడంతో తోస్తున్న ప్రయాణీకులు

ప్రజాశక్తి-మోపిదేవి : అవనిగడ్డ-విజయవాడ కరకట్ట మార్గంలో బస్సుల పనితీరుపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అవనిగడ్డ నుంచి విజయవాడ వెళుతున్న కరకట్ట బస్సు వెళ్తూ వెళ్తూ ఆగిపోయింది. ఇంతకీ ఎందుకు ఆగిందయ్యా అంటే సెల్ఫ్ స్టార్టింగ్ అవ్వట్లేదు అని డ్రైవర్ చెప్తున్నాడు. బస్సు తోయడానికి ప్రయాణికులను దిగమని కండక్టర్ బతిమాలు కోవలసిన దుస్థితి నెలకొంది. నెట్టి నెట్టి ఇంకాస్త దూరం ఇంకాస్త దూరం అనుకుంటూ హైలెస్సా పాటలు పాడుకోవడం ప్రయాణికులు వంతు అయింది. చివరకు విజయవాడ ట్రాఫిక్ కానిస్టేబుల్ కూడా బస్సు తీయడానికి సాయం చేశాడు. తోయగా..తోయగా బస్సు స్టార్ట్ అయింది. అమ్మయ్య అని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలా బస్సుల గేర్ రాడ్లు విరిగిపోవడం, బస్సులు ఆగిపోతుండడంతో అవనిగడ్డ ఆర్టీసీ డిపోపై ప్రయాణీకులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

గృహ రుణమేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - గుడివాడ : వినియోగ దారులకు అన్ని విధాలుగా బ్యాంక్ సేవలను అందించేందుకు భారతీయ స్టేట్ బ్యాంకు అందుబాటులో ఉంటుందని, ఈ నెల 15, 16 తేదిలలో మెయిన్ బ్రాంచ్‌లో గృహ రుణాలకు మోగా మేళాను నిర్వహిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఛీప్ మేనేజర్ బి.ముకుందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా శని,ఆదివారాలలో ఖాతాదారులకు ఇంటి నిర్మాణం, గృహల కొనుగోలుపై ప్రత్యేకంగా మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ రుణాలు అందించేందుకు మెయిన్ బ్రాంచ్‌లో ప్రత్యేకంగా కౌంటర్‌లను ఏర్పాటు చేసినట్లు, ఈ సదవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ ముకుందరావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

వైసిపి నాయకుల విమర్శలు విడ్డూరం

ప్రజాశక్తి - గుడివాడ : వల్లభనేని వంశీని కూటమి ప్రభుత్వం కక్షగట్టి అక్రమంగా అరెస్టు చేసింది అని సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని, వంశీ లాంటి వ్యక్తిని అరెస్టు చేయడం వల్ల న్యాయం గెలిచిందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

బర్డ్‌ఫ్లూ కలకలంపై నమూనాల సేకరణ


ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లలో విక్రయిస్తున్న కోళ్లకు బర్డు లక్షణాలు అని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పశుసంవర్ధక శాఖ, ఉయ్యూరు నగరపంచాయతీ అధికారులు పరుగులు పెట్టారు. వీరమ్మతిరునాళ్ళలో ఏర్పాటుచేసిన కోళ్ళ విక్రయించే స్టాల్సో కొన్ని మతి చెందడంతో బర్డుఫ్లూ లక్షణాలతో మతిచెందినట్టు సోషల్ మీడియా గ్రూపుల్లో గు రువారం రాత్రి వైరల్ అయ్యింది. దీంతో శుక్రవారం ఉదయం పశుసంవర్ధక శాఖ జి ల్లా అధికారి బి చిననరసింహులు, స్థానిక పశువైద్యశాల ఏడీ రామశేఖర్, ఉయ్యూరు కమిషనర్ పి వెంకటేశ్వరరావు స్టాల్స్ వద్దకు చేరుకుని పరిశీలించి పరిస్థితి తెలుసుకు న్నారు. బతికి ఉన్న కోళ్లనుండి రక్తము, ఇతర అవయవాలు శాంపిళ్లు తీసిపరీక్ష నిమి త్తం ల్యాబ్ కు పంపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ లక్షణాలు ఉంటే గుట్ట లుగా కోళ్లు మత్యువాత పడతాయని, కేసెస్లో ఉంచిన కోళ్ళు తొక్కిసలాటకు మతిచెంది ఉంటాయని భావిస్తున్నా మన్నారు. విక్రయస్టాల్స్, కోళ్లు ఉంచేప్రదేశాల్లో మున్సిపల్ కమిషనర్ శుభ్రంచేయించి బ్లీచింగ్, సున్నం, డిస్ ఇన్పెక్టెంట్ పనులు చేయించారు. కోళ్లు ఉంచే చోట పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కోళ్లు విక్రయించే వారిని ఆదేశించారు.



ఆలయం వద్ద కోళ్లు విక్రయించే చోట బ్లీచింగ్ చల్లి పనులు పరిశీలిస్తున్న ఉయ్యూరు కమిషనర్ వెంకటేశ్వరరావు, వెటర్నరీ ఏడీ రామశేఖర్

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం 18,86,311 ల చెక్కులను బుద్ధ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలో 116 మంది పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 92 లక్షల 88 వేల 236 రూపాయలు అందజేసినట్లు తెలిపారు. పేదల వైద్యానికి ముఖ్య మంత్రి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు



చెక్కులు అందజేస్తున్న బుద్ధప్రసాద్



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను రైతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వి.రుద్రవరం గ్రామంలో మినుము పంటను రైతులతో కలసి ఆయన పరిశీలించారు. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మినుము పంటలో పేనుబంక ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు తగు సస్యరక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని తెలిపారు. పేనుబంక ఆశించిన మొక్కలు మినుము మొక్క కాండం మొదలు నుంచి చివరి వరకూ రసం పీల్చే పురుగు చుట్టూ చేరి మొక్క నుంచి రసం పీల్చి వడలిపోయేలా చేస్తాయని తెలిపారు. తద్వారా దిగుబడులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. రైతులు వెంటనే డైమిథోయేట్ 400 మిల్లీలీటర్లు ఒక ఎకరా చొప్పున 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. రైతులు పురుగు మందుల షాపులలో మందులు కొనుగోలు చేసినప్పులు కొనుగోలు చేసిన మందుల యొక్క పూర్తి వివరాలతో రశీదును పొంది. పంట కాలం ముగిసే వరకూ జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ బి.దిలీప్, రైతులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత, నాణ్యమైన తాగునీటి సరఫరా అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి ,జిల్లా వెల్ఫేర్ ఏడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామాల్లోని పరిసరాల పరిశుభ్రతకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో విజయసారధి మాట్లాడుతూ గ్రామలలోని శానిటేషన్ పనులను, డ్రైనేజీ ఆధునికరణ పనులు, మంచినీటి పథకాల పనితీరుపై ప్రచారం వహించాలని ఆయన సూచించారు. గ్రామంలోని పరిసరాలు అన్ని పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో అన్ని గ్రామాలలో పారిశుధ్యం, స్వచ్ఛ తాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు 15 రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం వంటివి క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

హాస్టల్‌కు ఫ్యాన్లు, మిక్సీ అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ ఆధ్వర్యంలో లయన్ ఎన్ వి ఎస్ వి ప్రసాద్, ఎంపీ జేఫ్ ఆర్ధిక వితరణతో స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థినుల బీసి హాస్టల్ కు మూడు ఫ్యాన్లు, ఒక మిక్సీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్ లయన్స్ సభ్యులు పెరుమాళ్ళు, నవాబు పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ ప్రచారం

అంగన్వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి - వత్సవాయి : అంగన్వాడీ కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే కేంద్రాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో జరిగిన అంగన్వాడీల శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా హాజరై ప్రసంగించారు. అనంతరం బాలల ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్స్ బీబీజాన్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** పిబిపిబి అంటే పౌష్టికాహారంపై దృష్టి సారించడంతోపాటు అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ మెరుగుపరచడం మొదలగు అంశాలపై శిక్షణ తరగతుల కార్యక్రమం సిడిపిఓ సూపర్వైజర్ జి.సత్యవతి ఆధ్వర్యంలో జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణ అంగన్వాడీ కార్యకర్తల తిరువూరు ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు మండలాల్లో జరుగుతుందని ఆమె తెలిపారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.ప్రభావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోషణ, పూర్వ ప్రాథమిక విద్యకు శిక్షణ గురించి తెలిపారు. పోషకాహార లోపం పిల్లలను గుర్తించాలన్నారు. వారికి ఏ విధమైన పౌష్టికాహారం అందించాలో, వారి తల్లిదండ్రులకు ఏవిధంగా అవగాహన కల్పించాలో, అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంగన్వాడీ సూపర్ వైజర్ పి శారదా, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేషన్ మాధురి మరియు జగ్గయ్యపేట పట్టణ ఒక్కటి, రెండు సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలపాటి విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - భవానీపురం : ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరపున బరిలోకి దిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొనకళ్ళ బుల్లయ్య, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ అన్నారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం కూటమినేతలతో సమావేశం నిర్వహించారు. కొనకళ్ళ బుల్లయ్య, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్ బేగ్ మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ రమణ బాబు పర్యటన

ప్రజాశక్తి - నందిగామ : 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా నందిగామ పురపాలక సంఘ కమిషనర్ ఇ.వి.రమణ బాబు తడి చెత్త , పొడి చెత్తను వేరు చేసే ఇంటిలో కంపోస్ట్ తయారు చేసి సేంద్రీయ ఎరువుగా మార్చే ప్రక్రియపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. జి.సరిత, 3వ వార్డు, యం. రాధిక, 14వ వార్డులో స్వయంగా తడిచెత్త , పొడిచెత్తను వేరు చేసి అవగా హన కల్పించారు. పొగాకు కాడలను నీటిలో నానబెట్టి సేంద్రీయ పురుగు మందుగా ఉపయోగిం చుకొని వారి ఇంటిలో మొక్కలను పెంచు తున్నారు. ఎం.రాధిక, 14వ వార్డు, జి.సరితను కమీషనర్ స్వయంగా అభినందించి వారికి ప్రశంసా పత్రం అందజేశారు. ప్రతిరోజు పట్టణంలో రైతు బజారు, అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ తనిఖీ చేశారు. చిన్న పిల్లలు కూడా క్యాంటీన్‌లో టిఫిన్ చేయటం గమనించి చిన్న పిల్లల మాటలకు ముగ్ధులయ్యారు. రామన్నపేట రోడ్డు, కారం మిల్లు వద్ద ఇంటి నుండి మురుగునీరు నేరుగా రోడ్డు మీదకు పారుచున్నందున సదరు సమస్యను పరిష్కరించే నిమిత్తం మురుగు నీటిని జిల్లా కోర్టు వద్ద ఉన్న కల్వర్ట్‌లోనికి ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ ఎఇ జె.ఫణి శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టి.గురునాథం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సచివాలయ వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీస్, ఫిట్టర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.





చందర్లపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - చందర్లపాడు : 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని విజయవాడలో ప్రజా సంఘాలు పలు ఉద్యోగ, రైల్వే, ఉపాధ్యాయ, లాయర్స్ బిఎస్ఎన్ఎల్ సంఘాల నాయకులు, గ్రాడ్యుయేట్స్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని అభ్యర్థించారు. చందర్లపాడు మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చందర్లపాడు, కొడవటికల్లు, కొండపేట, పున్నవల్లి, వెలది కొత్తపాలెం, పోపూరు, విపిరింతలపాడు, ఏటూరు, చింతలపాడు, తోట రావులపాడు, తర్లపాడు గ్రామాల్లో ఉద్యోగుల్ని, గ్రాడ్యుయేట్స్‌ని, నిరుద్యోగుల్ని, ఉపాధ్యాయులని కలిసి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ల నుంచి మంచి స్పందన వచ్చిందంటూ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపి నాయక్, కౌలు రైతుల సంఘం మండల నాయకులు మన్నెపల్లి శ్రీనివాసరావు, మల్లెల పిచ్చేశ్వరరావు, తదితరులుపాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును ఐక్యంగా గెలిపించుకుందామని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తున్న ఉద్యమ అభ్యర్థి లక్ష్మణరావును పిలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ల నుంచి మంచి స్పందన వచ్చిందని విశ్రాంత ఉపాధ్యాయులు సంజీవరెడ్డి తెలిపారు. కెఎస్ లక్ష్మణరావు, 18 సంవత్సరాల కాలంలో శాసనమండలిలో మన ప్రాంతానికి సంబంధించిన కె.వి.ఆర్ కాలేజీ ఎయిడెడ్ గురించి నిత్యం ప్రజల మధ్య ఉండే మనిషి మన కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని మండలంలో గ్రాడ్యుయేట్లను కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో, సచివాలయలలో ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం నాయకులు చాట్ల.రవి, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో ప్రచారం...



వీరులపాడులో ప్రచారం...

జగ్గయ్యపేటకు భార్గవ్ మృతదేహం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో గండ్రాయి గ్రామానికి చెందిన చిట్టూరి సాయిబాబా కుమారుడు చిట్టూరి భార్గవ్ గత నెల 31 వ తేదీన ఐర్లాండ్ దేశంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించిన విషయం విధితమే. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో శుక్రవారం జగ్గయ్యపేటకు భార్గవ్ మృతదేహం చేరుకుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నెట్టెం రఘురాం, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, జగ్గయ్యపేట నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వేరువేరుగా భార్గవ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



ఎస్ఐ రామకృష్ణకు ఎసిపి ప్రశంస

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాటి నివారణ చర్యల్లో భాగంగా అన్ని ప్రధాన రహదారులతో పాటు విస్సన్నపేటలో నలుమూలలను కలుపుతూ అనుసంధానం చేస్తూ కట్టుదిట్టంగా ఇప్పటికే 25 నాణ్యమైన సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు ఎస్ఐ జి.రామకృష్ణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనుసంధానంగా ఒక అనుబంధ శాఖను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో కలిసి పని చేసేందుకు అన్ని రకాల వ్యాపారస్తులకు, విద్యా శాఖల యాజమాన్యాన్ని కలుపుకొని గతంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన ప్రణాళికతో స్థానిక మండల పోలీస్‌స్టేషన్ పర్యవేక్షణలో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వ్యాపారస్తులను ఆహ్వానించి సిసి కెమెరాల వ్యవహార శైలిపై ఎసిపి వై.ప్రసాదరావు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఇంతటి చక్కని కార్యక్రమానికి రూపకల్పన చేసి నేరాలను అరికట్టే ప్రయత్నానికి ఎస్ఐ జి.రామకృష్ణను ఎసిపి వై.ప్రసాదరావు ప్రశంసించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు భాగంగా భద్రత దృష్ట్యా విస్సన్నపేట పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు ఎసిపి వై.ప్రసాదరావు పంపిణీ చేశారు.



16న ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : 16న విజయవాడలో జరిగే జనసేన జిల్లా ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. గురువారం రాత్రి నందిగామ ఒసి క్లబ్‌లో జనసేన నందిగామ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలందరిని కలుపుకుని పోవాలని కోరారు. నియోజకవర్గం సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సమయపాలన పాటించి క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి శ్రీకాంత్, జనసేన సీనియర్ నాయకులు గుడివాడ సాంబశివరావు, బొమ్మిశెట్టి భాస్కరరావు, చలమల మధు, వడ్డెల్లి సుధాకర్, తాటి సాయి, సూరా సత్యనారాయణ, రాము, యరబడి సురేష్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ఉదయభానును గజమాలతో సన్మానించారు. తొలుత జిల్లా జనసేన ఆత్మీయ సమావేశం పోస్టర్లు ఉదయభాను ఆవిష్కరించారు.

శివరాత్రికి ముస్తాబవుతున్న దేవాలయం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలం వినగడప రెవెన్యూ పరిధిలో ఉన్న కొత్తపల్లి సమీప కట్టలేరు ఒడ్డున వర్ధిల్లుతున్న ఉమా గౌరీ శంకర దేవాలయం దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతోంది. మూడు దశాబ్దాలుగా స్వామివారి ఉత్సవాలు ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈనెల 26న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకొని ఆలయ ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పూర్వం వసతుల కల్పన అంతంతమాత్రంగా ఉండటంతో యాత్రికులు కొంతమేరకు అసౌకర్యానికి గురికావాల్సి వస్తుంది. కానీ ఈ ఏడాది ఆలయ కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధతో పనులు (దాతల సహకారంతో) ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వినగడప గ్రామంలో ఉన్న శ్రీ మదన వేణుగోపాలస్వామి నాటి కాలంలో కట్టలేరులో (శ్రీ వేణుగోపాలస్వామి మడుగు)లో స్నానమాచరించినట్లు పూర్వీకులు చెబుతారు. నాటినుండి నేటి వరకు ఈ వేణుగోపాలస్వామి మడుగులో వివిధ గ్రామాలకు చెందిన అనగా, కృష్ణ ఖమ్మం జిల్లాలకు సంబంధించి యాత్రికులు సంవత్సరిక విడుపు స్నానాలు (అంటు స్నానాలు) చేసి, పూల, మైల తెప్పలు నీళ్లలో విడిచిపెడతారని ఆలయ పురోహితులు అప్పయ్య శాస్త్రి వివరించారు. మహాశివరాత్రి రోజు ఉదయం 5 గంటల నుండి పూజలు నిర్వహిస్తారని, 11 గంటలకు శ్రీ ఉమా గౌరీ శంకర స్వామి వివాహం ఘనంగా జరుగుతుందని వివరించారు. ఇక్కడ సంవత్సరిక స్నానాలు చేస్తే, ఆ కుటుంబాల మధ్య అంటు చెల్లుతుందని భావన. శివరాత్రి నాడు వేలాదిమంది యాత్రికులు వచ్చి పెద్దల స్నానాలు చేసి శ్రీగౌరీ శంకర స్వామివార్లను దర్శించుకుంటారు.



దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధి : ఈ ఏడాది దాతల సహకారంతో ఆలయ ఆధునీకరణ పనులు నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చిపోవు యాత్రికుల సౌకర్యార్థం బాత్రూములు, స్నానానికి వెళ్ళినప్పుడు అనుకూలమైన మెట్లు, శాశ్వత నిర్మాణాలు చేపట్టగా, యాత్రికుల అవసరార్థం మోటార్లు ఏర్పాటుతో జల్లు స్నానాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ గువ్వల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులు యాత్రికులతో పాటు ఆలయ కమిటీ సభ్యుల సహకారం ఉందని వివరించారు.





ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : రేమల్లె శ్రీ విజ్ఞాన్ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఈవో పీ. వి. జె రామారావు, ఏపీ మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ రవి సాగర్, బాపులపాడు ఎంఈఓ రామ్ బల్ సింగ్ పాల్గొని చదువు విశిష్టతను తెలిపారు. చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి వెళతారని విద్యార్థులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్ పూర్ణ సాంగోజు పాల్గొన్నారు. అతిథులను ఘనంగా సన్మానించారు.

శిరస్త్రాణం భారం కాదు, బాధ్యత

- ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్

ప్రజాశక్తి-విజయవాడ : శిరస్త్రాణం ధరించటం భారం కాదని, అది బాధ్యతని, ప్రాణాలు కాపాడడంలో హెల్మెట్ అస్త్రం వంటిదని ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరలో వాహనదారుల భద్రత కోసం రవాణాశాఖ అధికారులు శిరస్రాణం ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. విభిన్న శైలిలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన ప్రతి ఒక్కరికి అధికారులు చాక్లెట్లను పంపిణీ చేశారు. "హెల్మెట్ పెట్టుకో చాక్లెట్ పట్టుకో అని నినాదంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ. మోహన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, తద్వారా ప్రమాదాల కొని తెచ్చుకుని వ్యక్తిగతంగా కుటుంబపరంగా ఇబ్బందులు పడటం చేయెుద్దన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వాహనదారులతోపాటు కుటుంబ సభ్యుల జీవితాలను సైతం అస్తవ్యస్తంగా మారుస్తుందన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురైన వారిలో సంవత్సరానికి వందల సంఖ్యలో మత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు ఒక రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రమాద సమయంలో మన ప్రాణాలకు అస్త్రంలా ఉపయోగపడుతుందన్నారు. చాలామంది వాహన చోదకులు తమకు ఎటువంటి ప్రమాదం జరగదని భావిస్తుంటారని కానీ మీరు సక్రమమైన విధానంలో వాహనం నడుపుతున్నప్పటికీ ఎవరైనా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలలో సైతం ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. మీరు ధరించే హెల్మెట్ వలన మీ కుటుంబ సభ్యులను కూడా రక్షిస్తుందనే నిజాలను దష్టిలో పెట్టుకోవాలన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు రోడ్ల పైకి ప్రవేశం లేదని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులపై కేసులు నమోదు చెయ్యడం లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు ఆర్ ప్రవీణ్, కే వెంకటేశ్వరరావు, వాహన తనిఖీ అధికారులు వి. పద్మాకర్, ఎ. ఉదయ శివప్రసాద్, డీవి రమణ, బి. శ్రావణి, గీతాంజలి, ప్రియదర్శిని, కెవి రవిగోపాల్, బి ఉమ మహేశ్వరరావు, లాజర్ బాబు, యం. రాజుబాబు పాల్గొన్నారు.

పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి పద్మావతి



రైతుల విశిష్ట నమోదు సంఖ్య పరిశీలిస్తున్న పద్మావతి

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు రైతు భరోసా, భీమా, యోజన, అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు అందజేయాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అగ్రీ స్టాక్ పోర్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యవసాయ అధికారి రైతులకు విశిష్ట నమోదు సంఖ్య గురించి అవగాహన కల్పించి అగ్రిపోర్టర్‌లో నమోదు చేయించాలని అన్నారు. రైతులకు ఇచ్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు ఈ పదకొండు విశిష్ట అంకెల ద్వారా వస్తాయని తెలిపాలని అన్నారు. రైతు సేవా కేంద్రాలు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారి ప్రయోజనాలు కాపాడాలని అన్నారు. మంటాడ, తాడంకి, లంకపల్లి, కష్ణాపురం రైతు సేవ కేంద్రాల గురించి ఎంక్వయిరీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ సంచాలకులు సునీల్, వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

విరాళం అందజేత



విరాళం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రేమికుల రోజు పురస్కరించుకొని అదే రోజు 13 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ రాము పద్మావతి దంపతులు శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారు వివాహ 13వ వార్షికోత్సవంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాదివాడ వారి కోదండ రామాలయ నిర్మాణ నిమిత్తం రూ పదివేల 116 లు మాదివాడ వెంకట సుబ్బారావుకు ఆలయ నిర్మాణ ప్రాంగణంలో అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు టి ఆనంద్ మాదివాడ రాధాకష్ణ మాదివాడ విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివిసీమలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలను గుర్తించి తన వంతు సాయంగా రూ 5058 నగదును ఆ సంస్థ కార్యదర్శి లీలా కష్ణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అన్నపురెడ్డి కష్ణ, బండే శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము కుటుంబ సభ్యులు దామెర్ల రాజా కాగితాల లంక బాబు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ : కలెక్టర్



ప్రజాశక్తి-వత్సవాయి : ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో సమగ్రాభివృద్ధిలో ఈ రెండు బ్లాక్‌లను ముందంజలో నిలిచేలా కృషి చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ శుక్రవారం పెనుగంచిప్రోలులో క్షేత్రస్థాయిలో పర్యటించి, వివిధ సూచికల్లో ప్రగతికి అమలుచేస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. పోషణకు సంబంధించి క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలు, వాటి అమలుతీరును పరిశీలించడంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి పూర్వ ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వేలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందస్తు పరీక్షలు ఆరోగ్య భద్రతకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చుతాయనే విషయాన్ని ప్రజలకు వివరించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 79 మంది ఉపాధ్యాయులకు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సహిత విద్య శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను గుర్తించడం, సైన్ లాంగ్వేజ్, బ్రెయిలీ లిపి, విద్యా హక్కు చట్టం-11 సూచికలు, అందుబాటులో ఉన్న ఉపకారవేతనాలు తదితరాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించగా, కలెక్టర్ లక్ష్మీశ శిక్షణ పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. పదో తరగతి విద్యార్థులతో కూడా కలెక్టర్ ముచ్చటించి, త్వరలో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వారి సన్నద్ధతను పరిశీలించారు. ప్రస్తుత సమయం చాలా కీలకమని.. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ.300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో చేపట్టాల్సిన పనులపైనా కలెక్టర్ మార్గనిర్దేశనం చేశారు. ఉపాధి హామీ కూలీలతో ఆయన ముచ్చటించారు. పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, పెనుగంచిప్రోలు బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, డ్వామా పీడీ ఎ.రాము, పెనుగంచిప్రోలు ఎంపీడీవో జి.శ్రీను, తహసీల్దార్ శాంతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రసాయన మందులు ఎక్కువగా వాడొద్దు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని తెంపల్లి గ్రామంలో మిను ము పొలాలను శుక్రవారం మచిలీపట్నం డిఆర్సి టీం పరిశీలిం చింది. అవసరానికి మించి పురుగుమందులు స్ప్రే చేస్తున్నారని గమనించారు. రైతులకు పురుగు మందుల వాడకంను వివరంగా వివరించారు. సరిపడా మందులు వాడుకొని దిగుబడి పెంచుకొని, సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సలహాలు ఇచ్చారు. రైతు రిజిస్ట్రీ ప్రోగ్రాంలో పాల్గొని, రైతులకు మండల వ్యవసాయ అధికారి వై.రజిని రైతులకు ఐడి రిజిస్ట్రేషన్ విలువ తెలిపారు. రైతులకు తప్పనిసరిగా ఐడి అనేది క్రియేట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి టీం జ్యోతి రమణి , ఏడిఏ శ్రీనివాస్, ఏఓ పద్మజా తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిటిసి హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం జడ్పీటీసి ఎలిజబెత్‌ను రాణిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. గన్నవరం మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ఎలిజబెత్ రాణిని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గాన్ని వంశీ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. వంశీ కడిగిన ముత్యాంలాగా బయటకు వస్తారని అన్నారు.

పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : హెచ్ఐవి బాధితులను చులకనగా చూడకూడదని వారితో ఆప్యాయతగా ఉండాలని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. శు క్రవారం గుడివాడ సిఐటియు కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సహకారంతో స్టిగ్మా రిడక్షన్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎల్ మధుసుధానరావు మాట్లాడుతూ హెచ్ఐవి ఉన్నా ఎఆర్‌టి మందులు వాడుకుంటూ పౌష్టికాహారం తినడం వల్ల వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని వివరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక ఆశయ సాధికార సేవ వారి సహకారంతో బియ్యం, బెల్లం, రాగిపిండి, కిసిమిసులు, గోధుమ పిండి, నువుల ఉండలు, వేరుశనగలు, మంచి నూనే, ఉల్లిపాయలు, పల్లి ఉండ్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పిపిటిసిటి కౌన్సిలర్ విజయ, డిఆర్‌పి బి.మౌనిక, డానార్ సిహెచ్ సువర్ణరాజు, ఎంఅండ్ఇ కం ఎఎ పి శ్రీనివాసరావు, జోనల్ సూపర్‌వైజర్ బి రాకేష్, ఎల్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబుల దాడిలో గాయాలైన బాధితులకు పరామర్శ

విజయవాడ: మొగల్రాజపురంలోని బోయపాటి మాధవరావురోడ్డు ప్రారంభంలో ఉన్న ఎస్ఎస్ఎస్ వైన్స్ షాప్ సమీపంలో స్థానికంగా నివాసం ఉంటున్న కోయిల నాగరాజు, కోయిల వీర్రాజు ఈనెల 12వ తేదీన మద్యం సేవించి పలువురిపై దాడి చేశారు. బాధితులని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండిమెడ క్రాంతి కుమార్, నాయకులు శివ, బాబు, బాబిరామ్ పరామర్శించి అండగా ఉంటామని తెలిపారు. ఘటన జరిగి రెండు రోజులైనా పోలీసులు కేసు నమోదు చేయలేదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని, తాగితే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని బ్యానర్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చూస్తామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.



పార్కుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-విజయవాడ : పార్క్ కు వచ్చే సందర్శకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, మదర్ తెరెసా జంక్షన్, వెటర్నరీ కాలనీ ప్రాంతాలని పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వెటర్నరీ కాలనీలో ఉన్న పార్కును సందర్శించి, అక్కడ వచ్చిన ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంచేందుకు మరమ్మతులన్ని పూర్తి చేసి ప్రజలకు సత్వరంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్లో ఉన్న ప్లేగ్రౌండ్ పరిశీలించి, ప్రజలు ఆడుకునేందుకు వీలుగా ప్లే గ్రౌండ్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.టిక్కిల్ రోడ్, మదర్ తెరిసా జంక్షన్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. డ్రైన్ ల లో పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ, తీసిన పూడికలన్నీ కూడా వెంటనే తీసేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలను చూసి ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు మీద ఉన్న పాత వాహనాలను పోలీసువారి సమన్వయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి సత్యకుమారి పాల్గొన్నారు.



తైక్వాండోలో సత్తా చాటిన ఏకత్వ పాఠశాల విద్యార్థులు


ప్రజాశక్తి - వీరులపాడు, నందిగామ : ఇటీవల కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో జరిగిన అంతర్ జిల్లాల తైక్వాండో పోటీల్లో పొన్నవరంలోని ఏకత్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారు. 61 కేజీల విభాగంలో కె.వర్ధన్ సాయి రజత పతకం, 30 కేజీల విభాగంలో పి.జయ రేణుక, ఎం.లక్ష్మి సహస్ర, వి.యశస్విని కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఆత్మరక్షణ క్రీడల్లో ఒకటైన టైక్వాండో క్రీడను తమ పాఠశాలలోని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా టైక్వాండో శిక్షకులు తండు రత్నకాంత్‌ని పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పిఇటి నాగమణి పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్‌లో మైలవరం విద్యార్థులకు కాంస్యం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హ్యాండ్ బాల్ పోటీల్లో కాంస్య పథకం లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఉమెన్ హ్యాండ్‌బాల్ పోటీలు ఇటీవల విజయవాడలో జరిగాయన్నారు. ఈ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. వీరిని కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది అభినందించారు. ఈ నెల 18, 19 తేదీల్లో అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలు జరుగుతాయని ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నె స్వామి తెలిపారు.

వెస్టీజ్ స్టాక్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పరిసరప్రాంత వెస్టీజ్ వినియోగ. దారులకు అందుబాటులో స్థానిక జగన్నాధపు రం కాలనీలో పోతుల చెరువు వద్ద స్టాక్ పాయిం ట్ ప్రారంభించారు. కంపెనీ క్రౌన్ డైరెక్టర్ మందా శ్రీనివాసరావు మినీ డీఎల్సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత వాతావరణం, నకిలీ వస్తువులు, కల్తీ ఆహారప దార్థాల వల్ల వినియోగదారులు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తు లతో పాటు కంపెనీ ఇచ్చిన ప్రొడక్ట్ గ్యారంటీ, భారీ డిస్కౌంట్స్ వల్ల వినియోగ దారులు వెస్టీజ్ ఉత్పత్తుల పట్ల మక్కువ చూపుతున్నారని శ్రీనివాసరావు తెలిపారు. మనిషి కి కావలసిన హెల్త్ కేర్, పర్సనల్ కేర్, హోం కేర్, బ్యూటీ కేర్, అగ్రి కేర్, ఎయిర్ వాటర్ ప్యూరిఫ యర్స్ వంటి ఉత్పత్తులన్ని స్టాక్ పాయింట్‌లో అందుబాటులో ఉన్నందువల్ల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైమండ్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పిల్లల్లో గుండె జబ్బులపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆస్టర్ రమేష్ హాస్పిటల్ చిన్నపిల్లల గుండె జబ్బుల వైద్య విభాగం ఆధ్వర్యంలో 'పుట్టుకతో వచ్చే గుండె జబ్బులపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు, డివైస్ చికిత్సలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న పిల్లలు వారి తల్లిదండ్రులు 100 మంది పాల్గొని, తమ అనుభవాలను పంచుకున్నారు. సదస్సులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణులు, శస్త్ర చికిత్సా వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవ్, డాక్టర్ జ్యోతి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ కత్తుల అనూష, డాక్టర్ భరత్ సిద్ధార్థ పాల్గొని చికిత్స పొందిన పిల్లలకు వివిధ ఆటల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు, చిన్నపిల్లల గుండె జబ్బులు భావోద్వేగపూరితమైన సమస్యగా మారుతాయన్నారు. చిన్నపిల్లలకు గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, ఇది అధునాతన వైద్య పరికరాలు, నైపుణ్యం, సమగ్రమైన టీం వర్క్ అవసరమయ్యే చికిత్సల్లో ఒకటిగా గుర్తించబడిందని అని తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ప్రత్యేక చిన్నపిల్లల గుండె వైద్య విభాగం ఇప్పటివరకు



చిన్నారులతో, తల్లిదండ్రులతో ఆస్పత్రి యాజమాన్యం, వైద్యులు

5,500 మంది పిల్లలకు గుండె సంబంధిత చికిత్సలు అందించి, వారి కుటుంబాలకు ఆశాజ్యోతి కలిగించిందని హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు తెలిపారు. ఈ విభాగం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ మహేంద్ర బాబు, సీనియర్ వైద్య నిపుణురాలు డాక్టర్ వసుంధరాదేవి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజు పాల్గొన్నారు.

డాక్టర్ సరితకు అవార్డు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మధుమేహ వ్యాధి నివారణకు విశేష కృషి చేస్తున్న విజయవాడకు చెందిన ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ సరిత కాకాని డయాబెటిస్ ఇండియా సంస్థ నుండి ప్రతిష్ఠాత్మక 'డయాబెటిస్ ఇండియా ఫెలోషిప్ అవార్డు'ను అందుకున్నారు. మధుమేహ వ్యాధిపై 15 సంవత్సరాలుగా చేపట్టిన పరిశోధన, ఎన్నో అవగాహన కార్యక్రమాలకు గానూ డాక్టర్ సరితకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి 13న అహ్మదాబాద్‌లో ప్రారంభమైన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ డయాబెటిస్‌లో డాక్టర్ సరిత ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ ష్వార్జ్ చేతుల మీదుగా



ఈ అవార్డును అందుకున్నారు. నగరంలో మధుమేహ వ్యాధి నిపుణులుగా ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ సరిత, 2016లో డయాబెటిస్ అవేర్‌నెస్ ఇన్షియేటివ్ అవార్డు, 2022లో ఫాక్స్‌క్యూస్ టాప్ 100 ఇండియన్ ఉమెన్ అవార్డు, 2023లో ఆర్ఎస్ఎస్‌డిఐ ఉమెన్ డయాబెటాలజిస్ట్ అవార్డ్ పొందారు. ప్రస్తుతం అపోలో షుగర్ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, ఐఎంఐ మహిళా విభాగం కార్యదర్శిగా, ఇండియన్ ఉమెన్ నెట్వర్క్ సిఐఐ వెల్ బీయింగ్ ఛాప్టర్ కన్వీనర్‌గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. పలువురు మిత్రులు, డాక్టర్లు సరితను అభినందించారు.

వినూత్న శైలిలో హెల్మెట్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శిరస్త్రాణం ధరించటం భారం కాదని, అది బాధ్యతని, ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ అస్త్రం వంటిదని ఉప రవాణా కమిషనర్ ఎ.మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరలో వాహనదారుల భద్రత కోసం రవాణాశాఖ అధికారులు శిరస్త్రాణం ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. విభిన్న శైలిలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన ప్రతి ఒక్కరికి అధికారులు చాక్లెట్లను పంపిణీ చేశారు. 'హెల్మెట్ పెట్టుకో చాక్లెట్ పట్టుకో' అని నినాదంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ.మోహన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, తద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకుని వ్యక్తిగతంగా కుటుంబపరంగా ఇబ్బందులు పడటం చేయొద్దన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వాహనదారులతో పాటు కుటుంబ సభ్యుల జీవితాలను సైతం అస్తవ్యస్తంగా మారుస్తుందన్నారు. మీరు ధరించే హెల్మెట్ వలన మీ కుటుంబ సభ్యులను కూడా రక్షిస్తుందనే నిజాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న మోహన్, ప్రవీణ్

రోడ్ల పైకి ప్రవేశం లేదని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులపై కేసులు నమోదు చెయ్యడం లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, వాహన తనిఖీ అధికారులు వి.పద్మాకర్, ఎ.ఉదయ శివప్రసాద్, డీవి రమణ, బి. శ్రావణి, గీతాంజలి, ప్రియదర్శిని, కెవి రవిగోపాల్, బి ఉమ మహేశ్వరరావు, లాజర్ బాబు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలన అధికారులు సత్యనారాయణ, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ శ్రీదేవి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కూల్ పార్కు పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జడ్పీహెచ్ స్కూల్ పార్కును మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో కలిసి మరల తిరిగి పార్క్‌ని వాడుకలోకి తెచ్చేలా తగిన ఏర్పాట్లు చేశారు. స్కూల్ ఆవరణలో జిమ్, షటిల్ కోర్టు పరిశీలించారు. త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కూటమి నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





సదరం క్యాంపు సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వికలాంగుల సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ కోసం ఏర్పాటు చేసిన సదరన్ కేంద్రానికి వచ్చిన వికలాంగులకు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు. ఎంఎల్ఎకు వికలాంగులు తమ సమస్యలను వివరించారు. వారి సమస్యలపై స్పందించిన తాతయ్య ఏ ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. పరిశీలనకు వచ్చిన ఎంఎల్ఏ రాజగోపాల్ వైద్యులను సంప్రదించి వివరణ అడిగి తెలుసుకున్నారు. తగిన ఏర్పాటు చేయాలని ఎంఎల్ఎ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, బలుసుపాడు సర్పంచ్ యడ్లపల్లి సూరిబాబు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, పొన్నం వెంకటేశ్వర్లు, బైరబోయిన బాబు తదితరులు నివాళు లర్పించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - జి.కొండూరు : మండలం లోని మునగపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో అవక తవ కలు జరిగా యని, ఫీల్డ్ అసి స్టెంట్‌పై చర్య లు తీసు కోవా లని మునగ పాడు ఎంపి టిసి సభ్య రాలు రమా వత్తు నాగ



మణి భర్త శ్రీను ఆరోపి స్తు న్నారు. మూడు నెలలుగా జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీలు రాకపోయినా మస్టర్లు వేస్తున్నారని అన్నారు. కిరణా షాపులు, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లు రాసి సొమ్ము చేసుకుంటున్నారని పనులకు పదిమంది హాజరైతే 30 మంది పేర్లు రాస్తున్నారంటూ పేర్కొన్నారు. తక్కువమంది వచ్చినా ఎక్కువ పని చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తూ లాభం పొందుతున్నాడని పనికి హాజరైన వారిని వేరే వేరే ప్రదేశాలలో ఫొటోలు తీస్తూ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తున్నట్లు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తెలిపిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఎంపిటిసి భర్త శ్రీను ఆరోపిస్తున్నాడు.